జాతీయ అవార్డుకు లైన్ ఇన్‌స్పెక్టర్ ఎంపిక

విశాలాంధ్ర-మాకవరపాలెం : ఏ.పి.ఇ.పి.డి.సి.యం.ల్ విద్యుత్ శాఖ ఉద్యోగి బొంతు. మణిక్యాలరావు , లైన్ ఇన్స్పెక్టర్ , జాతీయ లైన్మాన్ దినోత్సవం 2025 సందర్బముగా జాతీయ స్థాయి ఉత్తమ ప్రతిబా అవార్డు కు ఎన్నిక అయ్యారు . ఈ సందర్బముగా తేది . 04.03.2025 న న్యూ ఢిల్లీ లో జరిగే కార్యక్రమం లో జాతీయ ఉత్తమ ప్రతిబా అవార్డు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి గారి చేతుల మీదుగా అందుకొనున్నారు.ఈ సందర్బముగా మాకవరపాలెం ఏ.పి.ఇ.పి.డి.సి.యం.ల్ విద్యుత్ శాఖ ఏ.ఇ. బాలకృష్ణ మరియు సహచర సిబ్బంధి లైన్ ఇన్స్పెక్టర్ బొంతు మణిక్యాలరావు గారికి ప్రత్యేక అబినందనులు తెలియజేశారు. మాకవరపాలెం మండలం ఖ్యాతి ఢిల్లీ స్థాయి లో గుర్తింపు రావడంతో మండల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

శివాలయం నిర్మాణానికి రూ.50,116 విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి చోడవరం మండలం, అద్దూరు గ్రామానికి చెందిన సాంబశివ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ప్రొప్రైటర్ గొల్లి శ్రీరామ్మూర్తి లక్ష్మీ దంపతులు రూ. 50,116 ఆర్థిక సహాయం శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి లక్ష్మి దంపతులు కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, కోరాడ శ్రీనివాసరావు, చింతల శ్రీను, ముర్రి కనకరాజు, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారి పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-రోలుగుంట : రోలుగుంట మండలం కె.నాయుడుపాలెం గ్రామ సచివాలయంలో మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీడీవో నాగేశ్వరరావు పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ఇకపై ప్రతి నెలా ఉదయం 7 గంటలకు పింఛన్ పంపిణీ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం 7 గంటలకు పింఛన్ పంపిణీ చేసే యాప్ పనిచేసేలా అవసరమైన మార్పులు చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేస్తుంటే ఏ కారణం చేత అంత దూరంలో పింఛన్ పంపిణీ చేస్తున్నారో వివరణ ఇచ్చేలా మార్పులు చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కాలేజీల్లో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు, ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పింఛను పంపిణీ చేసినా నమోదుకు అవకాశం కల్పించిందన్నారు.

విద్యార్థులతో పోలీస్ ఓపెన్ హౌస్

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలం కేంద్రం ఎస్ .రాయవరం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో పోలీస్ స్టేషన్ లోని ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై ఏ . విభూషణరావు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లోని రోజువారి కార్యక్రమాలు తదితర విషయాలపై ఎస్సై వివరించారు .సమాజంలో మంచి పనులు చేసే విధంగా విద్యార్థులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

హెరిటేజ్ డెయిరీ నూతన పాలసేకరణ ప్రారంభం

విశాలాంధ్ర-అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీ పాడిరైతులకు అందుబాటులో సేవలు అందించేందుకు నూతన పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూంద్రపు శేషు అన్నారు. శనివారం మూలజంప గ్రామంలో ఏర్పాటు చేసిన హెరిటేజ్ నూతన పాలసేకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని డెయిరీల కంటే పాలుకు అధిక ధర చెల్లిస్తూ , పాలు సరఫరా చేస్తున్న పాడిరైతులకు సంవత్సరానికి రెండుసార్లు బోనస్ ఇస్తున్నామన్నారు. ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేగి రాము, హెచ్ పిఆర్ కె అప్పారావు, వి నాగబాబు, వి సన్యాసినాయుడు, రామ సత్యనారాయణ, మహాలక్ష్మి తదితర పాడిరైతులు పాల్గొన్నారు.

పిపి అగ్రహారంలో పడకేసిన పారిశుధ్యం

- పర్యవేక్షణ లేని అధికారులు పనిచేయని క్లాప్ సిబ్బంది
- రోగాల పాలవుతున్న ప్రజలు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని పెదపూడి అగ్రహారం గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోక పోవడంతో గ్రామంలో వాడవాడ ఎక్కడికక్కడ చెత్త నిలిచిపోయింది. వార్డులోని రోడ్లు బురద మాయ మయ్యాయి. దీంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతూ విష జ్వరాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడుతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీలోని నీరు పారుదల కాక ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలను శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు ఎక్కడికక్కడే ఆగిపోయింది. దీంతో సమీపంలో ఉన్న ప్రజలు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకొని జీవిస్తున్నారు.అంతే కాకుండా రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం నిల్వ ఉండటంతో దోమల సంఖ్య విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల రోడ్లపైకి మురికినీరు వస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరు కు నిదర్శనంగా చెప్పవచ్చు.ఈ మురికి నీటి దుర్వాసన,దోమల వ్యాప్తి వల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లిన జాడే లేదని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.కనీసం నెలకు ఒక్కసారైనా మురికి నీటి కాలువలను శుభ్రం చేయాల్సి ఉండగా అవేమి పట్టనట్టుగా క్లాప్ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు మొద్దు నిద్రను వీడి డ్రెయినేజీలోని చెత్తా చెదారాన్ని తొలగించాలని కోరుతున్నారు.

ఆ నీరు తాగితే ఆసుపత్రుల పాలే : గ్రామంలోని ప్రధాన వీధిలో ఉన్న ఏకైక త్రాగునీటి బోరు చుట్టూ నీళ్ల నిలవ ఉండిపోవడంతో దోమలు బెడద పెరిగి దుర్వాసన వస్తుందని ఆ బోరు నీరు త్రాగడం వలన అనేక రోగాలు వస్తున్నాయని సంబంధించిన అధికారులు త్రాగునీటి బోరు చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రపరిచి సిమెంట్ ప్లాట్ఫారం ఏర్పాటు చేయాలని వాపోతున్నారు.

ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు

- పరీక్ష రాసిన 13145 మంది విద్యార్థులు
- అచ్యుతాపురంలో పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ విద్యార్థులు 11132 విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా 10832 హాజరయ్యారు. అలాగే వోకేషనల్ విద్యార్థులు 2532 పరీక్ష రాయవలసి ఉండగా 2313 హాజరైనట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఇలా ఉండగా విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం అచ్యుతాపురంలో గల ప్రశాంతి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడీయేట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, కళాశాలలో విద్యార్థులకు చేసిన ఏర్పాట్లను గూర్చి అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాకపోడం గమనించి వారి వివరాలను సంబంధిత కళాశాలలకు పంపించి, వారు పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి బి. సుజాతను జిల్లా కలెక్టరు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి బి. సుజాత, పరీక్షల చీఫ్ సూపరింటెండెంటు ఎస్. కుసుమావతి, డిపార్టుమెంటల్ అదికారి కె. సురేష్ కుమార్ పాల్గొన్నారు.

సబ్బవరం: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 1 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మండల కేంద్రంలో సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, డా. అంబేద్కర్ గురుకులం జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు పి. సుభాషిని, ఎస్.రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ పి సుభాషిని మాట్లాడుతూ తమ కాలేజీ పరీక్షా కేంద్రంలో 306 మంది విద్యార్థులకు గాను 298 మంది హాజరైనట్లు తెలిపారు. 8 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు తెలిపారు. అలాగే డాక్టర్ అంబేద్కర్ గురుకులం జూనియర్ కళాశాలలో 289 విద్యార్థులకు గాను 282 మంది విద్యార్థులు మొదట రోజు పరీక్షకు హాజరుకాగా 7 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు డాక్టర్ అంబేద్కర్ గురుకులం చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.రామకృష్ణ తెలిపారు. మొదట రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అన్నారు.

5న సెంట్రల్ లేబర్‌ఆఫీస్లో జరిగే చర్చలకు క్వారీ, క్రషర్స్ యజమానులు రావాలి

జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం

విశాలాంధ్ర-అనకాపల్లి : మండలంలోని బవులువాడలోని సంఘం కార్యాలయం 'శ్రామిక భవన్'లో క్వారీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సంఘ నాయకులు కోన మోహన్‌రావు మాట్లాడుతూ తమ లాభాలకు కారణమైన కార్మికుల కూలీ రేట్లు పెంచాల్సిన క్వారీ యజమానులు, వేతన ఒప్పందం కాలం పూర్తయి, రెండు ఏళ్ళు గడుస్తున్నా,11వ వేతన ఒప్పంద చర్చలకు రాకుండా మొండికేస్తున్నారని, దీనిపై కార్మిక సంఘం జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు, కేంద్ర, రాష్ట్ర లేబర్ అధికారులకు ధర్నాలు చేసి, వినతి పత్రాలు ఇచ్చింది. అయినా సరే యజమానుల నుండి నేటికీ స్పందన లేదు. ప్రస్తుతం కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం, రీజనల్ లేబర్ కమిషనర్ (విశాఖపట్నం) నుండి మార్చి 5న, మధ్యాహ్నం 3 గంటలకు ఇరు వర్గాలు చర్చలకు రావాలని, కార్మిక సంఘానికి 38 మంది క్వారీ,క్రషర్స్ యజమానులకు నోటీసులు వచ్చాయి.ఇప్పటికైనా యజమానులు స్పందించి కార్మిక సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగ్‌కు హాజరవ్వాలని కోరారు. ఈమీటింగ్‌కి వచ్చి, కార్మిక సమస్యలను పరిష్కరించ లేనట్లయితే కార్మికులు తదుపరి కార్యాచరణకు సిద్ధపడాల్సి ఉంటుందని ప్రకటించారు. ఈ సమావేశంలో క్వారీ కార్మిక సంఘం కమిటీ సభ్యులు సిహెచ్ రమేష్, ఎస్ అప్పలనాయుడు, ఏ అప్పలనాయుడు, జి చిన్నా, విష్ణు, డి జగ్గారావు, సిహెచ్ చిన్నారావు, కే నాయుడు, జి శ్రీను, జి దుర్గాప్పారావు, లింగ, జి రమణ, మామిడిపాలెం, మాకవరం, బవులవాడ, మార్టూరు గ్రామాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సుంకరమెట్టు శ్రీసత్యనారాయణ స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-అనకాపల్లి : సుంకర మెట్టు శ్రీ సత్యనారాయణ స్వామి శ్రీ సూర్యనారాయణ స్వామి వార్ల దేవస్థానం వైకుంఠ ఏకాదశి, మాఘమాసం రథసప్తమి సందర్భంగా భక్తులు దర్శనంకు వచ్చి హుండీలో కానుకలు, ద్వారా రాబడిని లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలతో శనివారం చైర్మన్ బొడ్డేడ మురళి ధర్మకర్తలు భక్తులు సమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి .మురళి పర్యవేక్షణలో భక్తులు హుండీలో వేసిన కానుకలు లెక్కింపు జరగగా ? 2,35,663 రూపాయలు రావడం జరిగిందని,గత సంవత్సరం కార్తీకమాసంలో 1,50,202 రూపాయలు హుండీ ఆదాయం రావడం జరిగిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 85,461 రూపాయలు ఎక్కువగా దేవస్థానానికి ఆదాయం వచ్చిందని స్వామివారి దర్శనం టికెట్లో ద్వారా 1,30,970 స్వామివారి ప్రసాదం ద్వారా 43,785 స్వామివారి వ్రతాల ద్వారా 54,800 పై అన్నిటి ద్వారా వచ్చింది 4,65,218 రూపాయలు వచ్చిందని చైర్మన్ మురళి తెలియజేశారు.ఈ మాఘమాసం రథసప్తమి వేడుకల మహోత్సవం సందర్భంగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్,రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ %౮% ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ సూచన సలహాలతో భక్తులకు సౌకర్యాలు కల్పించి గతంలో కంటే స్వామివారి వ్రతాలకు దర్శనమునకు గ్రామీణ ప్రాంతాల నుండి విశేషంగా భక్తులు తరలి రావడం జరిగిందని,దేవాలయంలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నామని మురళి తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పెంటకోట చంద్రావు, సూరిశెట్టి బల్లమ్మ, శ్రీకాకుళం గణపతి మారిశెట్టి భాస్కరరావు తురకలపూడి హేమఈశ్వర్ దొడ్డి భరత్ దేవాలయ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బంది ప్రధాన అర్చకులు విద్యాసాగర్, అటెండర్ అనపర్తి శంకర్రావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

ఐసిడిఎస్ పిఓ గౌరీ

విశాలాంధ్ర - గొలుగొండ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కిషోరీ బాలికలకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఐసి డేస్ ప్రాజెక్ట్ అధికారి గౌరీ తెలిపారు. శనివారం గొలుగొండ మండలంలో జోగంపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ కిషోరీ బాలికలతో ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. అదే విధంగా కిషోర్ బాలికలు చదువుల్లో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ఇప్పటినుంచే ప్రయత్నించాలని కోరారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జోగంపేట ప్రధానోపాధ్యాయురాలు సరోజిని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్య శ్రీ, సత్యవతి హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-చోడవరం : క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ వారి సహాయ సహకారాలతో విశాఖపట్నం క్షత్రియ యూత్ వింగ్ వారి ఆధ్వర్యంలో చోడవరం హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు ను చోడవరం ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్.రాజు చేతుల మీదగా శనివారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి తల్లితండ్రులకు తాము చదువుకున్న స్కూల్‌కి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్. పాండురంగా రావు, ఉపాధ్యాయులు, క్షత్రియ యూత్ వింగ్ సభ్యులు పృథ్వి రాజు, శ్రవణ్ వర్మ, అభివర్మ, కిరణ్ వర్మ, శ్రీవర్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల ఆహ్వానిత బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-చోడవరం : మార్చి 01, ఏ.పి & తెలంగాణ తెలుగు రాష్ట్రాల బాల్‌బ్యాడ్మింటన్ ఆహ్వానిత క్రీడా ఉత్సవాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ క్రీడలో శారీరక మానసిక ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలియజేశారు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు చోడవరం పుట్టినిల్లు అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ.వి.ఎస్.వి.ఎస్. ప్రసాద్ రావు, జొన్నాడ శ్రీను రెండు రాష్ట్రాల మ్యాచ్ రిఫరీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటియుసి

మార్చ్ 6వ తేదీన చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-యలమంచిలి : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మార్చ్ 6వ తేదీన చలో విజయవాడ జయప్రదం చేయాలని అనకాపల్లి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రస్తుత అమలు అవుతున్న అప్ కెస్ విధానాన్ని ప్రభుత్వం రద్దుచేస్తే ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్మికులకు భద్రతతో కూడిన మంచి విధానాన్ని తీసుకురావాలని, మున్సిపల్ కార్మికులు మరణించిన, రిటైర్ అయిన వారి స్థానంలో కొత్తవారిని నియమించి పని ప్రభావం తగ్గించాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు మార్చ్ 6వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని పెట్టారని, ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, డి మహేష్, జి రవి, డి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు సిద్ధం

జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ

విశాలాంధ్ర-అనకాపల్లి : భవన నిర్మాణ కార్మికులసమస్యలను పరిష్కరించకపోతే ఏఐటీయూసీ అధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని భవన నిర్మాణ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ అన్నారు. మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా భవన నిర్మాణ రంగం లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులు, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో గ్రామీణ వ్యవసాయం దెబ్బతిన్నదని, దీంతో వ్యవసాయ కూలీలు పట్టణాలు, నగరాలలో భవన నిర్మాణ కార్మికులుగా మారారని తెలిపారు. ఈ కార్మికులందరికీ వైద్యం, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని, కార్మికులందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ సంఘంఅధ్యక్షకార్యదర్శి చీర అప్పలరాజు, మారేడి పూడి సత్యనారాయణ, కార్మికులు చిన్ని గణేష్,గుమ్మాల నాగేశ్వరరావు, ఉప్పిలి ఆదినారాయణ,తోట సత్తిబాబు, పల్ల నర్సింగరావు, ఉప్పిలి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మేడ పైనుండి జారిపడి యువకుడు మృతి

విశాలాంధ్ర-గొలుగొండ : ప్రమాదవశాస్తూ కాలు జారీ మేడ పైనుండి పడిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనపై కృష్ణ దేవి పేట ఎస్ఐ వై తారకేశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గొలుగొండ మండలం చీడి కాడ నాగపురం గ్రామానికి చెందిన మరిసా కృష్ణారావు (30 శుక్రవారం రాత్రి భోజనం అనంతరం తన ఇంటి మేడపై నిద్రించాడు. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మూత్ర విసర్జన కోసం లేచి ప్రమాదవశాస్తూ కాలుజారి సిసి రోడ్డుపై పడిపోయాడు దీంతో తలకు వెనుక భాగంలో బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే కృష్ణారావు మృతి చెందాడు. ఆ ఇంటికి రక్షణ కూడా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లుగా కృష్ణదేవపేట ఎస్సై వై తారకేశ్వరరావు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని నర్సీపట్నం పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

రాష్ట్ర పునఃనిర్మాణ దిశగా రాష్ట్ర బడ్జెట్

సామాజిక కార్యకర్త జీవివి సత్యనారాయణ

విశాలాంధ్ర-పాయకరావుపేట : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద పీట వేశారని సామాజిక కార్యకర్త జీవివి సత్యనారాయణ అన్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీల అమలుకు బంగారు బాట వేశారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు బడ్జెట్ లో నిధులు కేటాయింపు జరిగిందన్నారు. పంచాయతీ రాజ్, హోం శాఖ, వైద్య, విద్యా రంగానికి, బి.సి.సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ. 6700 కోట్లు బడ్జెట్ లో కేటాయించారని, గృహనిర్మాణం, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమానికి భారీ కేటాయింపులు చేశారన్నారు. అలాగే సంక్షేమంతో పాటు అభివృద్ధికి, రాజదాని అమరావతి నిర్మాణం, రోడ్ల నిర్మాణం, నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు, టెక్నాలజీ వినియోగానికి, సాగునీటి రంగానికి కేటాయింపు చేశారన్నారు. అనకాపల్లి జిల్లాలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి, తాండవ, రైవాడ, పెద్దేరు జలాశయాల ప్రాజెక్టుల అభివృద్ధికి నిధులు కేటాయింపు చేయటం హర్షనీయమన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా అభివృద్ధి దూరమైన ఆంధ్రప్రదేశ్ ను మరలా అభివృద్ధి గాడిలో పెట్టే మార్గానికి రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, నారా లోకేష్, బడ్జెట్ రూప కల్పనలో పాలు పంచుకున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

పెన్షన్ల పంపిణీ శత శాతం పూర్తిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-మునగపాక: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మొదటి రోజే శత శాతం పూర్తిచేయాలని కలెక్టరు విజయకృష్ణన్ తెలిపారు. శనివారం మునగపాకలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టరు పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు అందించారు.విభిన్న ప్రతిభావంతుల పెన్షను పొందుతున్న ఆడారి పల్లవి,ఆడారి మహేష్ నాయుడు, వృద్ధాప్య పెన్షను పొందుతున్న ఆడారి అప్పలనాయుడు,ఆడారి జగ్గయ్యమ్మలకు పెన్షన్లు అందించారు.వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఉషారాణి,వెలుగు ఏపిఎం బలరాం, ఈవోపీఆర్డి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎవరెక్స్ డ్రగ్స్ పరిశ్రమ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి

విశాలంధ్ర-అచ్యుతాపురం : సెజ్ లో గల ఎవరెక్స్ డ్రగ్స్ ఫార్మా పరిశ్రమలో రసాయనాలు పడి తీవ్రగాయాలకు గురై అచ్యుతాపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించి , నష్టపరిహారం ఇవ్వాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము డిమాండ్ చేశారు .శనివారం ఆయన గాయపడిన కార్మికులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా నివారించవలసిన అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి తప్ప ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలు పాటించడంలో తీవ్రంగా విఫలం చెందుతున్నారని ఆరోపించారు. భద్రత ఆడిట్లు సక్రమంగా జరగక పోవడం వలన ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయన్నారు. ఈరోజు జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షకు 228 మంది హాజరు

విశాలాంధ్ర-మాకవరపాలెం : మకవరపాలెం గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.శనివారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 238 మంది విద్యార్థులకు గాను 228 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ భారత శ్రీ తెలిపారు. మాకవరపాలెం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, కేజీబీవీ, ఇమ్మానియేల్ కాలేజీ విద్యార్థులు మాకవరపాలెం పరీక్షా కేంద్రంలో పరీక్షలకు హాజరయ్యారు.

మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. పాయకరావుపేట, పెదరామభద్రపురం గ్రామాల్లో జరిగిన ప్రత్యేక పారిశుధ్య పనులు కార్యక్రమంలో ఎంపీడీవో జయప్రకాశరావు, ఈవోపీఆర్డి సిహెచ్. చంద్రశేఖరరావు పాల్గొన్నారు. పలు గ్రామాలలో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులు కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల్లో నిరాశ నింపిన కూటమి ప్రభుత్వం

సంయుక్త కిసాన్ మోర్చా కమిటీ

విశాలాంధ్ర-చోడవరం : కూటమి ప్రభుత్వం రైతుల్లో నిరాశ నింపి మొండి చేయి చూపి నిలువునా ముంచిందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆరోపిస్తోంది ఏపీ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు పెద్దపీట వేస్తామని చెప్పి, గెలిచిన తర్వాత 'ఒడ్డు దాటాక బోడి మల్లన్న" చందంగా అన్నదాతను నిలువునా మోసం చేసిందని రెడ్డిపల్లి ఆరోపించారు. చెరుకు రైతులకు పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పాటు చేశారు అని అన్నారు. జిల్లాలో మూడు సుగర్ ఫ్యాక్టరీలు మూతబడి, ఒక చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మాత్రమే క్రషింగ్ చేస్తూ కార్మికులకు కర్షకులకు అండగా ఉందన్నారు. ఈ ఏడాది క్రషింగ్ సీజన్లో నిరంతరంగా సుమారు 30 సార్లు పైన చెరకు గానుగాట నిలిపివేసి, చెరకు రైతు వెన్ను విరుస్తున్నారు అని తెలియజేశారు. కేవలం రాష్ట్ర బడ్జెట్లో రైతులకు పెద్దపీట వేస్తామని, సహకార చక్కెర ఫ్యాక్టరీలకు బడ్జెట్ కేటాయించకుండా రైతులను నిరాశపరచడం కుటమి ప్రభుత్వానికే చెల్లిందని తెలిపారు. రానున్న కాలంలో అధికార ప్రభుత్వానికి రైతులు, కార్మికులు బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాగిరెడ్డి సత్యనారాయణ, నాయుడు బాబు, రైతు సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో మహిళా దినోత్సవాలు

విశాలాంధ్ర-కె.కోటపాడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఎనిమిది రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వి మంగతాయారు తెలిపారు. శనివారం ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. స్థానిక హైస్కూల్ బాలికలతో సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తూ.. అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మహిళలు, బాలికల హక్కులు, సమానత్వం సాధికారిత కొరకు అనేక అంశాలపై కార్యక్రమాలు ఉంటాయన్నారు. కిషోర బాలికలతో సైకిల్ ర్యాలీ, మహిళలతో మొక్కల నాటించడం, బాల్యవివాహాల నిషేధం పై అవగాహన కల్పిస్తామన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం, చిరుధాన్యాలు వినియోగించడం, యోగ, బాలికలకు పలు అంశాలపై కౌన్సిలింగ్ ఉంటాయన్నారు. మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడం, లింగ నిర్ధారణపై వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టడం, బాలికలకు స్కిల్ డెపలప్మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేయడం, మహిళల్లో సమానత్వం ఆర్థిక స్వాపలంబన కల్పించడం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం పద్మావతి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, కళ్యాణి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమెన్ సేఫ్టీ వీక్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన

విశాలాంధ్ర -బుచ్చయ్యపేట: మండలంలోని ఉమెన్ సేఫ్టీ వీక్ ప్రోగ్రాంలో భాగంగా బుచ్చయ్యపేట పోలీసు స్టేషన్లో స్థానిక దిబ్బిడి ప్రభుత్వ పాఠశాల, బుచ్చయ్యపేట జాజిమొగ్గాలు స్కూల్ లోని విద్యార్థులను స్టేషన్ పరిసరాలకు తీసుకువచ్చి ప్రతిరోజు పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, సమాజంలో శాంతి పరిరక్షణ కోసం పోలీసు సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియపరిచే విధంగా అవగాహన కల్పించారు. అంతేకాక ఆడపిల్లలు మరియు మహిళలు పైన జరుగుతున్న అఘాయిత్యాల పట్ల ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపే కొన్ని సూచనలును విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం పోలీసు, ఫైర్ డిపార్ట్మెంట్, అంబులెన్స్, సైబర్ క్రైమ్ కి సంబంధించిన ఉచిత ఫోన్ నెంబర్లను విద్యార్థులు తెలుసుకొని భద్రపరచుకోవాలని తెలిపారు అదేవిధంగా స్టేషన్లో ఉన్నటువంటి లాకప్ రూమ్, రిసెప్షన్ రూమ్, ఎస్సై రూమ్, రైటర్ %డ% కంప్యూటర్ రూమ్ చూపించి వారి యొక్క విధులు కూడా విద్యార్థులకు ఎస్ఐ శ్రీనివాసరావు వివరించారు. అనంతరం స్టేషనుకి వచ్చిన విద్యార్థులందరికీ స్నాక్స్ అందజేసి, తిరిగి వార వారి స్కూల్లోకి పంపించారు.

భారతీయ ధర్మ పరిషత్ చైతన్య పాదయాత్ర

విశాలాంధ్ర-నాతవరం : శనివారం నాతవరం మండల కేంద్రంలో భారతీయ ధర్మ పరిషత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ చరనానంద భారతి స్వామి ఆధ్వర్యంలో భారతీయ ధర్మ పరిషత్ చైతన్య పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం నాతవరం పురవీధుల గుండా సాగింది. అనంతరం సనాతన ధర్మ సభ విశ్వ కళ్యాణ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణ చరనాసంద భారతి స్వామి మాట్లాడుతూ సనాతస హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, గోవదను నిషేధించాలని, గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించి, గో సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అంతేకాకుండా భారతీయ హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు పురాతన ఇతిహాస కావ్య గ్రంథాలు విద్యార్థులకు నేర్పించడంతోపాటు, ఒక పాఠ్యాంశంగా రూపొందించాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజనవీర సూర్యచంద్ర, నాతవరం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సబ్బి కుమార్ స్వామి, వెలగా వెంకట కృష్ణారావు, గొంప సత్యనారాయణ, పలువురు హిందూ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సబ్బవరం రూరల్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం: అంతర్జాతీయ టైలర్స్ డే పురస్కరించుకొని మండల కేంద్రంలో వాసవి క్లబ్ సబ్బవరం రూరల్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోనల్ చైర్మన్ బి.వి.ఎన్ .రామారావు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా సీనియర్ టైలర్లు కందుకూరి చిదంబరం, సోంబాబు ల ను పుష్ప గుచ్చాలు ఇచ్చి దుశ్శాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టైలర్లు వాసవి క్లబ్ సబ్బవరం రూరల్ ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ దంగేటి సన్యాసిరావు, ట్రెజరర్ సున్న సతీష్, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోలాటం చిడతలు బహుకరించిన శ్రీకృష్ణ మందిర వ్యవస్థాపకులు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని మల్లం గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయ ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని శ్రీ గజ్జాలమ్మ కోలాటం బృందం గురువుగారైన పల్లా శ్రీను చేతుల మీదుగా కోలాటం బృందం చిన్నారులకు ఆలయ వ్యవస్థాపకులు బొట్ట మారాజు తన సొంత నిధులతో కోలాటం చిడతలను అందజేశారు కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్లు గొలగాని శ్రీనివాస్, ముచ్చల అప్పారావు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

రోలుగుంట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

విశాలాంధ్ర-రోలుగుంట : శనివారం రోలుగుంట పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తకోట సీఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. చట్టాలపై విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు తమని తాము ఎలా రక్షించుకునే మార్గాలను సీఐ వివరించారు. అనంతరం ఆయుధాలు, సెక్షన్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణారావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కేజీబీవీ విద్యార్థినీలు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కామర్స్ డిపార్టుమెంటు యూనివర్సల్ సంపో జనరల్ ఇన్సూరెన్సు మరియు ఇన్సురెన్సు యొక్క ఉద్యోగ అపకాశాలపై డిగ్రీ విద్యార్థులకు అపగాహస సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ప్రొడక్ట్ గురించి ఎన్ ఎస్ ఈ ట్రైనర్ ఎం. శ్రీను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డా. బి. సీతాలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా సేల్స్ మేనేజర్ బి. వెంకటేష్ పాల్గొని విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ బి.శంకర్ , డా.ఎస్ . సత్యనారాయణ మరియు టీ. లక్ష్మి , కామర్స్ లెక్చరర్ తదితరులు పాల్గొన్నారు.

గంగాభవాని సేవలు ఆదర్శనీయమం

విశాలాంధ్ర- సబ్బవరం : మండలకేంద్రంలోని ఎమ్ పి డి ఓ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న సారిపల్లి గంగాభవాని సేవలు ఆదర్శనీయం అని ఎమ్.పి.పి బోకం సూర్యకుమారి రామునాయుడు,ఎమ్ పి డివో పి. పద్మజ అన్నారు. సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరం లో ఎమ్.పి.డి.ఓ కాయలయ ఉద్యోగి సారిపల్లి గంగాభవాని పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న ఎమ్.పి.పి బోకం సూర్యకుమారి ,ఎమ్.పి.డి .ఓ పి. పద్మజ మాట్లాడుతూ గంగాభవాని ఎంపీ డివో కార్యాలయం లో సహాయకులుగా విధులను అంకితభావంతో నిర్వహించి పలువురు అధికారుల మన్ననలు అందుకుంటూ, మరో పక్క గృహిణి గా ఇంటిని పిల్లలను తానే అమ్మా నాన్న గా భాద్యతలు నెరవేర్చుకుంటూ పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అనంతరం భవాని ముగ్గురు కుమా ర్తె లు మాట్లాడుతూ చిన్నతనం నుంచి నాన్న లేక పోయినా అన్నీ తానయి తమను ప్రయోజకులను చేసిన అమ్మకు కృతజ్ఞతలు చెప్పుకుంటూ గడిచిన గతాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం గంగాభవానిని ఎమ్ పి పి,ఎమ్ పి డి ఓ, ఎంపీడివో కార్యాలయం సిబ్బంది, వివిధశాఖల అధికారులు దుస్సాలువాతో ఘనంగా సత్క రించి సన్మానించారు. కార్య క్రమంలో మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్ బోకం రామునాయుడు, బోను గంగునాయుడు, ఎమ్ ఈ ఓ 1మరియు 2 ఎస్ లక్ష్మణరావు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

కురసాల కన్నబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన గండి రవికుమార్

విశాలాంధ్ర- సబ్బవరం : విశాఖపట్నం వైస్సార్సీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మరియు వైస్సార్సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబుని విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, వైస్సార్సీపీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి కరణం ధర్మశ్రీ లతో కలిసి పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ ఆయనను శనివారం మొట్టమొదటిసారిగా మార్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా కన్నబాబుకి పుష్ప గుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన పెందుర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నిత్యం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు అండగా ఉండాలని ప్రజలు తరుపున ప్రభుత్వం పై పోరాడుతూ ఉంటూ నియోజకవర్గంలో ముందుకు సాగాలని తెలియజేసారు. అయన వెంట సబ్బవరం మండలం వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు, అప్పికొండ సత్యనారాయణ, కరక రాము, గురి శ్రీనివాస్, గండి రవికుమార్ యువ సైన్యం ఉన్నారు.

మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీలు ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ

విశాలాంధ్ర-చీడికాడ : మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీలు ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ అని మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఏలుసూరి ఘాటీలు అన్నారు. మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తా శ్రీనివాసరావు అధ్యక్షతన మండలంలోని జైతవరం గ్రామంలో అమరవీరుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు అనంతరం కొవ్వొత్తులతోర్యాలీ నిర్వహించారు ఈసందర్భంగాఅయన మాట్లాడుతూ ఎస్సీల ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ మాదిగల అమరవీరుల త్యాగాలను వలన సాధించామన్నారు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ముప్పై సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేసి చివరికి వారి ప్రాణాలను కూడా పణంగా పెట్టారన్నారు అమరవీరుల త్యాగాలను మరువలేమని అన్నారు త్వరలో హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వేలగొంతలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాటేలు పిలుపునిచ్చారు యం యస్ పి మాడుగుల నియోజకవర్గ నాయకులు మారడబూడి నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలోకంటిపాము సంతోష్ కుమార్ చిన్న సంతోష్ మంగయ్య దుర్గాప్రసాద్ మధు ఏలుచూరి అచ్చన్న, పైడ్రాజు, అర్జున, విజయ్ ఏలుసూరి నూకరత్నం కంటిపాము జ్యోతి మారేడపూడి మణి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమన్వయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర -వి. మాడుగుల : అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మాడుగుల మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వెలుగు సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా మండలంలో ఏదైనా ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని, ఆ గ్రామంలోని రైతులు అందరితోను నూరు శాతం ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించి విధంగా రైతులను చైతన్య పరిచి ఆ గ్రామాన్ని నూరు శాతం ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మార్చడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఆ గ్రామానికి సంబదించిన పాడి, వ్యవసాయ పంటలు, ముఖ్య వనరుల గురించి చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఈ సమావేశంలో మండలం వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు, వెలుగు ఏపిఎం అప్పలనరసమ్మ, ప్రకృతి వ్యవసాయ సిబంది పాల్గొన్నారు.

దార్లపూడిలో స్కౌట్ అండ్ గైడ్స్

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయురాలు రమణశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలు ప్రారంభించమని దీనివల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. ప్రవేశ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాసరావు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-మాకవరపాలెం : పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేయాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి సిబ్బందికి తెలిపారు. శనివారం రావన్న పాలెం మాకవరపాలెం తామరం కొండల అగ్రహారం రాచపల్లి గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మంగ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ గట్టు ఆక్రమణలపై సర్వే

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలం లోని పెదరామభద్రపురం సమీపంలోని ఊడి పల్లపు కాలువ గట్టు ఆక్రమణలపై ఇరిగేషన్ ఏఈ శ్రీరామ మూర్తి, రెవెన్యూ సిబ్బందితో సర్వే చేయించారు. కాలువగట్టును అనుకొని లేఅవుట్ యజమాని కాలువ గట్టు పూర్తిగా ధ్వంసం చేసి, లేఅవుట్ లో కలిపేసుకున్నారని, గట్టుపై ఉన్న తాటి చెట్లు తొలగించారని రైతుల ఫిర్యాదు మేరకు పరిశీలించి నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులతో సర్వే చేయించారు. అలాగే పెంటకోట వద్ద పాటి కాలువ, ఇసుక కాలువలపై మధుములు, గేట్లు పరిశీలించినట్లు ఇరిగేషన్ ఏఈ శ్రీరామ మూర్తి తెలిపారు.

ఘనంగా గుడివాడ హైస్కూల్ వార్షికోత్సవం



విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలోని ఉపాధ్యాయులు విద్యార్థులు ఉద్దేశించి పలు విషయాలను వివరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నాగన్న దొర మాట్లాడుతూ... విద్యార్థులు ఏకాగ్రతతో చదవడం వల్ల పోటీ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు పాఠశాల స్థాయిలోనే చదువు అనేది మంచి అపగాహస కలిగి ఉంటే భవిష్యత్తులోనే ఉన్నత స్థాయికి ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరము విద్యార్థులు దేశభక్తి సినిమా గేయాలతో నృత్యాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ఉత్సాహంగా జరగడంతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేటకాయల భాస్కర్ రావు, మహేశ్వరి, శ్రీదేవి, భవాని, పద్మాపతి, కుందూరు రాజు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.